


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి
నెల్లూరు

శనివారం ఏప్రిల్ 20 2024 పేజీలు : 8





## టీడీపీని గెలిపిస్తేనే రాష్ట్రానికి మనుగడ

- నెలబల్లి రెట్టపల్లి నుంచి పాశం సమక్షంలో 50 కుటుంబాల వైసిపి నుండి టీడీపీలో చేరిక



3

## విధ్వంసానికి.. వికాసానికి...

# మధ్య పోరాటం

సోమిరెడ్డి ఎమ్మెల్యే కావడం.. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యం.
నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్

- సోమిరెడ్డికి కాకాణి కి మధ్య తేడాను ప్రజలు గమనించండి
- ఎమ్మెల్యేగా గెలిచిన గెలవకపోయినా నిరంతరం, నిస్వార్థంగా ప్రజాసేవ చేసిన వ్యక్తి సోమిరెడ్డి.
- సోమిరెడ్డి దగ్గర డబ్బు మూటలు లేకపోయినా ప్రజాసేవ చేయాలన్న పెద్ద మనసు ఉంది.
- ఓటు వేసే ఐదు సెకండ్లు ఆలోచించి వేయండి. రానున్న
- ఐదేళ్లు ప్రజాసేవ చేయడానికి మాజీ మంత్రి సోమిరెడ్డి సిద్ధంగా ఉన్నారు.





## జగనన్న ప్రభుత్వంతోనే..

# అభివృద్ధి సాధ్యం

- పనిచేసే ప్రభుత్వానికి ఓటేయండి

మేరిగ రేవంత్ చక్రవర్తి

- కోట ప్రచారంలో ఫ్యాను జోరు కొనసాగుతోంది.
- కోటలో వైసిపి ప్రచారంలో

కదం తొక్కిన వైసిపి శ్రేణులు

- ఎన్నికల్లో జగనన్నను, నాన్నను ఆశీర్వదించండి
- కోట మండలంలో ప్రచారం నిర్వహించిన
- మేరీగా మురళీధర్ మేరిగ రేవంత్ చక్రవర్తి

..వివరాలు 2 లో



## నిరంతరం ప్రజలతో మమేకమై ఉండే వ్యక్తి...

# కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

ప్రజలందరూ శ్రీధర్ రెడ్డిని ఆశీర్వదించండి

నిరాడంబరంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నామినేషన్

- వైసీపీ నుంచి తండోప తండాలుగా టిడిపిలోకి వలస వస్తున్నారు
- ఎమ్మెల్యేగా శ్రీధర్ రెడ్డిని ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్

వివరాలు 2 లో

పీడీఎఫ్ కోసం ఈ ఫోన్ నంబర్‌కు సంప్రదించండి : 9866858655

ప్రజాప్రశ్న
శనివారం 20 ఏప్రిల్ 2024

## నిరంతరం ప్రజలతో మమేకమై ఉండే వ్యక్తి.. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసి నగరంలోని ఆర్టీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూరూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నామినేషన్ నిరాడంబరంగా జరిగిందని బలబలాలు చూపించాల్సింది నామినేషన్ లో కాదని ప్రజల గుండెల్లో స్థానం ఉంటే గెలుపు తథ్యమని అన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉండే వ్యక్తి అని రూరల్ నియోజకవర్గం ప్రజలందరూ తమ ఆశీర్వాదాలు అందజేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ప్రజలందరూ ఎంత ఒత్తిడితో వైసిపి నాయకులను, పార్టీని ప్రేమిస్తున్నారో నోటిఫికేషన్ వచ్చిన అనంతరం తెలిసిందని. వైసిపి నాయకులు సైతం తండోప తండాలుగా తెలుగుదేశం పార్టీలోకి వలస వస్తున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడు, టీడీపీ, ఎన్డీయే కూటమితోనే సాధ్యమని ప్రజలు నిర్ధారించుకున్నారని అన్నారు. వైసిపి నాయకులు తమపై భారం తగ్గిందని చెబుతున్నారని బలవంతంగా గొంతుపై కాలు పెట్టి వారి చేత జై జగన్ అని చెప్పించే వారని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రజాపాలన ప్రజలు మెచ్చే పాలన రాబోతుందని, అందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి రూరల్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వారితో పాటు మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, కుడుముల చిరంజీవి గౌడ్, ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసానికి.. వికాసానికి... మధ్య పోరాటం

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సర్వేపల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా పొదలకూరు లోనీ గేట్ సెంటర్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారు. సభాస్థలిని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా సభ నిర్వహణ ఏర్పాట్లపై వారు చర్చించారు. పొదలకూరులో జరుగు సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని నేతలకు పిలుపునిచ్చారు. -అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ.. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కాకాని గోవర్ధన్ రెడ్డికి ఉన్న తేడాను ప్రజలు బేరీ చేసుకోండి. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన గెలవకపైన నిరంతరం నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తూనే ఉన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దగ్గర డబ్బు మూటలు లేకపోయినా ప్రజలకు ప్రజాసేవ చేయాలన్న మంచి మనసు ఉందని అదే ఆయనకు రక్షగా నిలవనుందని సర్వేపల్లి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించనున్నారని అన్నారు. ఇన్నాళ్లు భయంతో సర్వేపల్లి ప్రజలు బయటికి రాలేదని, వైసిపి రక్షస పాలనకు రోజులు చెల్లిపోయాయని, రాబోవు ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి, సోమిరెడ్డి ఎమ్మెల్యే కావడం ఖాయమని అన్నారు. మీరు వేసే ఓటు పై రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని, ఓటు వేసే ఐదు సెకండ్లు ఆలోచించి వేస్తే రానున్న ఐదేళ్ల సర్వేపల్లి ప్రజల కోసం కష్టపడి పని చేయడానికి సోమిరెడ్డి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు మొత్తం మే 13 కోసం ఎదురుచూస్తున్నారని తమ ఓటుతో కసి తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని



అన్నారు. నారా చంద్రబాబు నాయుడు సర్వేపల్లి ప్రజలకు భరోసా కల్పించేందుకు పొదలకూరుకు వస్తున్నారని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో సర్వేపల్లి ఎమ్మెల్యేగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఎంపీగా వరప్రసాద్ కు ఓట్లు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూటూరు మురళి కన్నబాబు, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు తలచిరి మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు వారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని తెలిపారు. ఏ మండలంలో అయితే ఓటరుగా పేరు నమోదు అయి ఉంటుందో ఆ మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎన్నికల విధులు ఆర్డర్ కాపీ ఓటరు మరియు ఐడి కార్డు ఈనెల 22వ తేదీ లోపు తీసుకువెళ్లి పోస్టల్ బ్యాలెట్ కొరకు నమోదు చేసుకోవాలని సూచించారు. మే నెల 5 మరియు 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఉంటుందని పోలింగ్ కేంద్రాల వివరాలు తెలియజేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ కరుణ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కోట ప్రచారంలో ఫ్యాను జోరు కొనసాగుతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పాలన కొనసాగించినదని మేరిగ రేవంత్ చక్రవర్తి అన్నారు.. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ముంగిట అన్ని సేవలు అందేలా చేశారని కొనియాడారు. పెత్తందారీలకు కొమ్ము కాసే ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలపై కుట్రలు పన్నుతున్నాయని వారి మాయలో పడితే నిరుపేదలు అందుకొంటున్న విద్య, వైద్యం తోపాటుగా మొదలైన సేవలు అందవన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారుతుందని అన్నారు. ఈ కుట్రలను చెందించేందుకు తెలివిగా అలోచించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోమారు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరచవలసినదిగా కోరారు
జగనన్న జెండా.. అజెండా రాష్ట్రాభివృద్ధేనని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కుమారుడు మేరిగ రేవంత్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం కోట మండలంలోని టెంకాయతోపు, సారంగం వారి వీధి, ముస్లిం వీధి, బజారు వీధులలో మేరిగ మురళీధరకు మద్దతుగా ఆయన కుమారుడు మేరిగ రేవంత్ చక్రవర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ నాయకులు నల్లపరెడ్డి వినోద్కుమార్రెడ్డి సారథ్యంలో మేరిగ రేవంత్ చక్రవర్తికిపార్టీ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నల్లపరెడ్డి వినోట్కుమార్ రెడ్డితో కలిసి మేరిగ రేవంత్ చక్రవర్తి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధితో పాటు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సందర్భంగా రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వంలో ఇంటింటికి లబ్ది చేకూర్చామని, మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నాన్న మరిగ మురళీధరకు ప్రజలంతా అండగా నిలిచి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ వ్యవస్థను పునరుద్ధరించి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించబోతున్నట్లు తెలియజేశారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దిల గురుమూర్తిని, ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న మేరిగ మురళీధరకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పలగాటి సంపత్ రెడ్డి, మొబిస్ బాషా తదితరులు ఉన్నారు.





ప్రజాప్రశ్న
శనివారం 20 ఏప్రిల్ 2024

# ఆశీర్వదించండి తిరుపతి పార్లమెంట్ ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా





▶▶ మద్దిల గురుమూర్తి

▶▶ హంగు ఆర్భాటం లేకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా మద్దిల గురుమూర్తి ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా మధ్యాహ్నం గం౹౹ 12.28 ని౹౹ తిరుపతి కలెక్టర్ కార్యాలయం చేరుకొన్న ఆయన ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీగా తన మూడు సంవత్సరాల పదవి కాలంలో తిరుపతి పార్లమెంట్ ప్రజలకి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమించానని అన్నారు. లిమ రోమారు తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే తిరుపతి పార్లమెంట్ ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని తెలియజేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభు త్వం సంక్షేమ పాలన కొనసాగించినదని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ముంగిట అన్ని సేవలు అందేలా చేశా రని కొనియాడారు. పెత్తందారీలకు కొ మ్ము కాసే ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలపై కుట్రలు పన్నుతున్నాయని వారి మాయలో పడితే నిరుపేదలు అందుకొంటున్న విద్య, వైద్యం తోపాటుగా మొదలైన సేవలు అందవన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారుతుందని అన్నారు. ఈ కుట్రలను చెందించేందుకు తెలివిగా అలోచించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోమారు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరచవలసినదిగా కోరారు.

# తాసిల్దార్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు



▶▶ వాకాడు తాసిల్దార్ ఎన్ వి నరసింహారావు

**వాకాడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గంలోని అన్ని తాసిల్దార్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని గూడూరు నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఎన్ వి నరసింహారావు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం వాకాడు తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెల్ప్ డెస్క్ ద్వారానే సంబంధిత పోస్టల్ బ్యాలెట్ పొందేందుకు ఈనెల 22న చివరి తేదీ. ఎక్కడ ఓటు ఉంటే అక్కడే పోస్టల్ బ్యాలెట్, కు దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారి తెలిపారు.గుర్తింపు కార్డు తప్పనిసరి, ఇతర జిల్లాలో ఓటు ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. హోమ్ బ్యాలెట్ కు విస్తృత ఏర్పాటు చేసి ఉన్నాయి. అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విలేకరుల సమావేశంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర రావు, ఎంఈఓ భాష పాల్గొన్నారు.

# టీడీపీని గెలిపిస్తేనే రాష్ట్రానికి మనుగడ



▶▶ చిల్లకూరు మండలం నెలబల్లి రెట్టపల్లి నుంచి 50 కుటుంబాల వైసిపి నుండి టిడిపి లో చేరిక

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగు దేశం పార్టీని గెలిపించు కుంటేనే రాష్ట్రానికి మనుగడ సాధ్యమ వుతుందని టీడీపీ జేనసేన బిజెపి ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పాశింసునీల్కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంగూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలోనెలబల్లి రెట్టపల్లి గ్రామం నుంచి 50 కుటుంబాల వైసిపి నుండి మన్నెం సూర్య నారాయణ ఆధ్వర్యంలోకండువా కప్పి టిడిపి లోకి మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గం తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు,నాయకులు, కార్యకర్తలు, మహిళలు టీడీపీకి ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. ఇంటింటికీ బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్సిక్స్ పథకాలను వివరిస్తూ... సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎస్ కె.కరీముల్లా,విశ్వనాథ్, సాయి కుమార్, తంబయ్య, గిరిదర్ కోటేశ్వరరావు, గిరిప్రసాద్,, సుప్రజ, సురేఖ, మమత, అంకమ్మ తదితరులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో పెటేటి వెంకటేశర్లు, నెలటూరు చిరంజీవి,జాకీర్,శివా, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు

▶▶ సూళూరుపేటలో కాంగ్రెస్ ను గెలిపించండి

▶▶ నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి గాడి తిలక్



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు అని, కాంగ్రెస్ పెద్దల సహకారంతో సూళూరుపేట నియోజకవర్గం తరపున కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని, గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని గాడి తిలక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాడి తిలక్ నామినేషన్ దాఖలు చేశారు. సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాయుడుపేట మండలం జువ్వలపాళెంకు చెందిన గాడి తిలక్ శుక్రవారం సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ నేతృత్వంలో గాడి తిలక్ సూళ్లూరుపేట నియజకవర్గం లో గత రెండు రోజులుగా ఎన్నికల ప్రచారం చేశారు.

## నామినేషన్ దాఖలు చేసిన తేదేపా సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశీ అభిమానులు కార్యకర్తల మధ్య శుక్రవారం నామినేషన్ పత్రాలను సూళ్లూరుపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి సమర్పించారు.ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధి నేత నారా చంద్రబాబు నాయుడు నాపై నమ్మకం ఉంచి సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నా పేరు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని, సూళ్లూరుపేట నియోజకవర్గంలో కచ్చితంగా తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఆమె వెంట పరసా రత్నం, వేనాటి సతీష్ రెడ్డి, నెలవల సుబ్రహ్మణ్యం, సుధాకర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఆరు మండలాల తెదేపా జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీపీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అజీజ్

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని మాగుంట లేఔట్ లో గల వారి నివాసంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ వేమిరెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు.



ప్రజాప్రశ్న
శనివారం 20 ఏప్రిల్ 2024

# సీఎం వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం




- గూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- వైసీపీలో చేరిన పనబాక అనుచరుడు కల్లూరు రవి
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- వైసీపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తాకల్లూరు రవి హామీ

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరడం, అలాగే ప్రభుత్వం కులాలు ,మతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తుండడంతో నేడు పార్టీలోకి తండోపతండాలుగా చేరుతున్నారని గూడూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. గూడూరు నియోజకవర్గచెన్నూరు గ్రామానికి చెందిన పనబాక దంపతులు అనుచరుడు, టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కల్లూరు రవి ఆ పార్టీ సభ్యత్వానికి 10 రాజీనామా చేసి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నియోజకవర్గ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ సమక్షంలో పార్టీలో చేరారు. గతంలో చెన్నూరు మేజర్ పంచాయతీలో వార్డు మెంబర్ గాను కాంగ్రెస్ పార్టీలో – జిల్లా ఉపాధ్యక్షులుగాను పనిచేశారు. తెలుగుదేశం పార్టీలో 5 చేరిన పనబాక కృష్ణయ్య, పనబాక లక్ష్మి దంపతులతో ముఖ్య 6 అనుచరుడిగా కొనసాగారు. జరుగుతున్న ఎన్నికల పరిణామాల్లో 5 పనబాక దంపతులు రాజకీయంగా స్తబ్దతగా ఉండటంతో వైసీపీ 3 నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి పిలుపుతో ఆ పార్టీలో7 చేరారు. కల్లూరు రవితో పాటు చెన్నూరుకి చెందిన ఒకటి రెండు – మూడవ హరిజనవాడలు, బీసీ కాలనీలకు సంబంధించి 200 – మంది అనుచరులు కూడా వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరూ కలసి కట్టుగా పనిచేసి యువనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆయన సహకారంతో ఈ గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తారని ఆయన పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా అయితే ప్రతి పేద కుటుంబంలో అభివృద్ధి వెలుగులు ఇంకా మెండుగా ఉంటాయని ఆయన అన్నారు.విద్యాపరంగా పేద విద్యార్థులు బాటలో ఉంటారని అన్నారు.సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా కల్లూరు రవి మాట్లాడుతూ వైసీపీ బలోపేతానికి, ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ గెలుపుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు. తదితరులు పాల్గొన్నారు.




## వచ్చేది వైసీపి ప్రభుత్వమే... రెండోసారి సీఎం జగనన్నే



- వ్యవస్థాపక అధ్యక్షులు వూటుకూరు మహేంద్ర రెడ్డి
- గూడూరు రూరల్ మండలం కాండ్ర గ్రామం లో టిడిపిని వీడి వైసీపీలోకి భారీ చేరికలు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రానున్న ఐదేళ్ల కాలంలో మెరుగైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం ఖాయమనివైసిపి నాయకులు జగనన్న సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు వూటుకూరు మహేంద్ర రెడ్డి అన్నారు.వైసిపి నాయకులు జగనన్న సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు వూటుకూరు మహేంద్ర రెడ్డి సమక్షంలో కాండ్ర గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ముప్పాళ్ళ పెంచలరాజు, నన్నూరు రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపిని వీడి వైసీపీలో చేరిన 40 కుటుంబాలు చేరారు. గూడూరు రూరల్ మండలం లోని కాండ్ర గ్రామం లో వైఎస్ఆర్ సీపీ నాయకులు ముప్పాళ్ళ పెంచలరాజు మరియు నన్నూరు రాజశేఖర్ ఆధ్వర్యంలో వూటుకూరు మహేంద్ర రెడ్డి సమక్షంలో 40 టీడీపీ కుటుంబాలు వైఎస్ఆర్ సీపీ పార్టీ లో చేరటం జరిగింది. వారిని జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వూటుకూరు మహేంద్ర రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. గ్రామంలో 40 కుటుంబాలు టిడిపి వీడి వైసీపీలో చేరడంతో వైసిపి మరింత బలోపేతం అయిందని జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి మరింత మంది కూడా టిడిపిని వీడి వైసీపీలో చేరే అవకాశం ఉందని గూడూరు నియోజకవర్గంలో వైసిపి క్యాడర్ చాలా బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వైసిపి నాయకులు ఊటుకూరు మహేందర్ రెడ్డి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట రెడ్డి,చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సంజీవయ్య గెలిపే ధ్యేయంగా ఒట్టూరు దంపతుల ఎన్నికల ప్రచారం

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గెలుపే ధ్యేయంగా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధా దంపతులు వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి లతో కలిసి శుక్రవారం మండలంలోని కల్లిపేడు, అయ్యప్పరెడ్డి పాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతిగడపకు వెళ్లి ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కల్లిపేడు పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సంజీవయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి పథకాల అమలతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మే నెల 13వ తేదీ జరిగిన ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థి కెలివేటి సంజీవయ్య,అభ్యర్థి మద్దెల గురుమూర్తిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల ప్రలోభాలకు గురికాకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అత్తి కాయల కృష్ణవేణి, వైసిపి నాయకులు సిద్ధారెడ్డి ప్రతాపరెడ్డి ,వైసీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లం చిట్టిబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

